# ‘ప్రజా పాలన’ను సద్వినియోగం చేసుకోవాలి



నాచారంలో ప్రజా పాలన ధరఖాస్తులను తీసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, జనవరి 5 : ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు. ఈ పథకానికి శనివారం చివరి రోజు కావడంతో దరఖాస్తు చేసుకోనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. నాచారం అన్నపూర్ణ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం అభయహస్తం కార్యక్రమాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆయన పర్యవేక్షించారు. హెచ్‌ఎంటీ నగర్‌లోని రీడింగ్‌రూంలో చివరి రోజు దరఖాస్తులు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, ప్రీతిరెడ్డి, రమేశ్‌గౌడ్, కట్టబుచ్చన్న గౌడ్, లడ్డు శివ, అషు, యాదగిరి, స్వామి, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే మర్రి



బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

మల్కాజిగిరి, జనవరి 5: అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మల్కాజిగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేరేడ్‌మెట్‌లో కొత్తగా మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కోర్టు కాంప్లెక్స్ బిల్డింగ్ కోసం కేటాయించిన భూమి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటా రామచందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, కోశాధికారి రంజిత, మురళి, భరత్, సుశాంత్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్‌లో 57,315 అభయ హస్తం దరఖాస్తులు

కాప్రా, జనవరి 5 : కాప్రా సర్కిల్‌లోని కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్లలో శుక్రవారం మొత్తం 5,464 అభయ హస్తం దరఖాస్తులను ప్రజలు అందజేశారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్రప్రభుత్వం అభయ హస్తం దరఖాస్తులను గత నెల 28 నుంచి స్వీకరిస్తున్న సంగతి తెల్సిందే. కాప్రా సర్కిల్‌లోని ఆరు డివిజన్లలో ఏర్పాటు చేసిన డివిజన్ల వారీ కౌంటర్లలో శుక్రవారం వరకు మొత్తం 57,315 దరఖాస్తులను ప్రజలు దాఖలు చేశారు. కాగా ఈ నెల 6న దరఖాస్తులు స్వీకరించేందుకు ఆఖరు రోజు. అర్హులైన పేద ప్రజలు అభయహస్తం కింద దరఖాస్తులను వెంటనే దాఖలు చేయాలని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రామంతాపూర్, జనవరి 5 : రామంతాపూర్ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం పద్మశాలి సంఘం భవన్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నూత న సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిక్క సత్యనారాయణ, చైర్మన్ రామనర్సయ్య, ప్రతినిధులు కత్తుల సుదర్శన్, గుండ్ల రవి, గంజి రవి, గంజి వెంకన్న, ఆలె రమేశ్, గజం మురళి, రాపోల్ శేఖర్, భిక్షమయ్య, చెన్న వీరేశం, సంగం వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్లు పంపిణీ

కాప్రా, జనవరి 5: కాప్రా డివిజన్, ఈశ్వరిపురికాలనీ హైటెన్షన్ రోడ్డు, గణేశ్ మార్బుల్ వెనకవీధిలోని మున్సిపల్ పార్కులో ఈ నెల 7న ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్లు, నీళ్లకుండీలు, దానా పంపిణీ చేయనున్నట్లు ప్రముఖ పర్యావరణ వేత్త నంబూరి కృష్ణం రాజు తెలిపారు. కృష్ణంరాజు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఆదివారం మొక్కలు, పక్షిగూళ్లు, నీళ్లకుండీలు, దానా పంపిణీ చేస్తున్నానని తెలిపారు.

## నాయకులు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

చర్లపల్లి, జనవరి 5 : నాయకులు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొనారు. శుక్రవా రం చర్లపల్లి డివిజన్, మధుసూదన్‌రెడ్డి కాలనీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భువనగిరి ధనుంజయ్యగౌడ్ మృతి చెందగా, మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ధనుంజయ్యగౌడ్ మృతి పార్టీకి తీరని లోటని, ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేని వన్నారు. ధనుంజయ్యగౌడ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల గుర్తింపునకు కృషి చేయాలి

మల్కాజిగిరి, జనవరి 5: ఉద్యమకారుల గుర్తింపు కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. శుక్రవారం అల్వాల్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ.. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. పుట్నాల కృష్ణ, ఏర్పుల దయాకర్, శోభన్‌బాబు, ఉదయ్, ముత్యాలు, రవి, శ్రీనివాస్, ఆనంద్, గణేశ్, ఓంకార్, శ్యామ్, గారే కృష్ణ, దయాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంకు రావాలని వినతి..



కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంకు హాజరుకావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు అహ్వాన పత్రిక అందజేస్తున్న ప్రతినిధులు

చర్లపల్లి, జనవరి 5: కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ప్రతినిధులు రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు అహ్వాన పత్రికను అందజేశారు. కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కమిటీ చైర్మన్ నందనం పాటి రామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ జాతీయ కోఆర్డినేటర్ రాఘవులు, మాజీ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు రాష్ట్రపతిని కలిసి మహాయజ్ఞంకు రావాలని కోరారు. అనంతరం, ఈసీఐఎల్ చౌరస్తాలోని సోలీస్ కంటి వైద్యశాలలో వారు మాట్లాడుతూ.. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 21న తిరుమల తిరుపతి దేవస్థానం, హనుమంత్ దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణంను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ కో కన్వీనర్, అశ్విని హెయిర్ ఆయిల్ ఎండీ సుబ్బారావు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో పేర్లు పరిశీలించుకోవాలి : డీసీ

మల్కాజిగిరి, జనవరి 5: ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ.. ఓటర్ల లిస్ట్‌లో పేర్లు , చేర్పులు, మార్పులు, తొలగింపులపై ఓటర్ లిస్ట్‌ను పరిశీలించుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి వివిధ పార్టీలు ఎన్నికల సంఘానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, అమ్‌ఆద్మీ పార్టీల నేతలు శ్రీనివాస్, గోపి, వగ్గు చంద్రశేఖర్, రొయ్యల కృష్ణమూర్తి, కృపాసాగర్, విష్ణువర్ధన్ ,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోమం నిర్వహిస్తున్న అర్చకులు



రిట్రీట్‌కాలనీ నుంచి శ్రీరామ జన్మభూమి అక్షింతలతో ఇంటింటికి దర్శనం చేయించడానికి వెళ్తున్న భక్తులు

మల్కాజిగిరి, జనవరి 5: అల్వాల్‌లోని శ్రీ గుండం బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం స్వామివారికి అభిషేకాలు, చక్రస్నానం అనంతరం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే.. అల్వాల్ సర్కిల్ రిట్రీట్ కాలనీ నుంచి శ్రీరామ జన్మభూ మి అక్షింతలను ఊరేగింపుగా భక్తులు ఇంటింటికి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, మాధవాచార్యులు, ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, రాము, సురేందర్ రాజు, రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రచారఖ్ బాధ్యులు శేఖర్ గౌడ్, సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, రాజసింహారెడ్డి, కమలాకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నర్సింహా, ఆదిత్యాకుమార్, కరణ్, మల్లికార్జున్, ప్రమోద్, అనిల్, సుకన్య, సుచరిత, శోభ, కల్యాణి, నిర్మల, శ్రీసాయి, శ్రీనివాస్, సరితారెడ్డి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు మంచి స్పందన



బీజేఆర్ నగర్‌లో ప్రజా పాలన దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, జనవరి 5: ప్రజా పాలనకు మంచి స్పందన ఉందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఆనంద్‌బాగ్ డివిజన్, బీజేఆర్ నగర్‌లో ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, జీఎన్‌వీ సతీష్‌కుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, ఉమేశ్‌సింగ్, బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

నేరేడ్‌మెట్, జనవరి 5 : మల్కాజిగిరి నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్‌లోని పోచమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, జీఎన్‌వీ సతీష్‌కుమార్, రాంచందర్, కన్నెమల్ల నాగరాజు, సంతోశ్‌రాందాస్, వైనాల ప్రవీణ్, జీడీ సంపత్ గౌడ్, వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

## అల్వాల్ సీఐగా బాధ్యతల స్వీకరణ

మల్కాజిగిరి, జనవరి 5: అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా రాహుల్‌దేవ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కాప్రా, జనవరి 5 : వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపయోగపడుతాయని మీర్‌పేట్ –హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం మల్లాపూర్ శ్రీకరి మహసన హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన మల్టీఫెసెటెడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యా ర్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలను పరిశీలించారు.

**PUBLIC NOTICE**

Date: 05.01.2024

The General Public at large are hereby informed that my Client Pranati Roy, W/o. S.C.Roy, R/o. Plot No.35, Bhanu Enclave, Phase-1, Yapral, Secunderabad-50008, have lost their original Documents Pertaining to Property to bearing H.No. 24-1/106, Venkatapuram, Alwal, Ranga Reddy District, and hereby Notify to the general public and claimants that the Original Sale Deeds for the scheduled Property has misplaced/lost and it is not traceable.

**Link Documents Details for Scheduled Propety**

1. Regd. Sale Deed Doc. No.2929/1986, dt. 28.04.1986
2. Regd. Sale Deed Doc. No.2930/1986, dt. 28.04.1986
3. GHMC BRS Copy in original

In case, any person/claimants have come into possession of the same may be restored to us within 7 days, failing which it will be presumed that the property is free from encumbrances and it is deemed that no person has any claim, interest or demand in the said Property.

Sd/- **Ch. VENKAT**
Advocate
Flat No.409, Vivekananda Towers,
Vivekananda Nagar, Kukatpalli, Hyderabad.
Ph: 7993031568 & 9390313865